క్లుప్తంగా

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకరం చేస్తున్న దృశ్యం

నందిగాం: అన్నివర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని పలువురు రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లు అన్నారు. వరుసగా నాలుగో ఏటా జగనన్న చేదోడు నిధులు జమ చేసినందుకు కృతజ్ఞతగా హరిదాసుపురం సచివాలయం వద్ద స్థానిక సర్పంచ్ కణితి ధనలక్ష్మి, నారాయణమూర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి వారంతా శనివారం క్షీరాభిషేకం చేశారు.

భూ రక్ష పథకంపై అవగాహన



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి: జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష పథకంతో గ్రామాల్లో ఆస్తులకు శాశ్వత హక్కు కలుగుతుందని టెక్కలి మండలం పెద్దరోకళ్లపల్లి సర్పంచ్ రాంపాత్రుని అనూషారెడ్డి అన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష పథకంపై శనివారం పంచాయతీ పరిధి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సంతోష్, నాయకులు ఆర్.మురళీరెడ్డి, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



బహుమతులు పొందిన విద్యార్థులు

టెక్కలి: స్థానిక శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల్లో భాగంగా విద్యార్థులకు వివిధ రంగాల్లో అవగాహన శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.రూపాదేవి, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం.మోహన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి: మకరాంపురం గ్రామానికి చెందిన భావన మహాలక్ష్మి, సాలినపుట్టుగ గ్రామానికి చెందిన సాలిన సీతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఆయా కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయనతోపాటు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లద్దుకేశవపాత్రో, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, స్థానిక నేతలు ఎలుసూరి అప్పారావు, పుల్లట వసంతరావు, సాలిన తమ్మయ్య, సాలిన భాస్కరరావు ఉన్నారు.


సీహెచ్‌సీకి జనరల్ సర్జన్ నియామకం



డాక్టర్ ఐశ్వర్యరాజ్యలక్ష్మి

మందస: హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి జనరల్ సర్జన్ స్పెషలిస్టును ఉన్నతాధికారులు నియమించారు. డాక్టర్ మద్దిలి ఐశ్వర్యరాజ్యలక్ష్మి జనరల్ సర్జన్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కోటబొమ్మాళి పీహెచ్‌సీ నుంచి బదిలీపై వచ్చారు. గైనకాలజీలో నిపుణత ఉన్న ఆమెను ప్రత్యేకంగా ఈ ఆస్పత్రికి నియమించారు.


భూహక్కు పత్రాలు పంపిణీ



రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న ఖోగయ్య

ఇచ్ఛాపురం రూరల్: ముచ్చింద్ర గ్రామ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చినపాన ఖోగయ్య శనివారం రైతులకు భూహక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాల నుంచి సమస్యాత్మకంగా ఉన్న భూ సమస్యలు రీ సర్వే ద్వారా పరిష్కారమయ్యాయన్నారు. భవిష్యత్తులో రైతుకు ఎటువంటి సమస్యలు లేకుండా కట్టుదిట్టమైన భద్రతతో భూహక్కు పత్రాలు అందిస్తుందని అన్నారు.

మంచినీటి సరఫరా



నీటిని పట్టుకుంటున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఉదయపురం ఉల్లాసపేటకు చెందిన ఇప్పిలి మురళీ ఔదర్యాన్ని చాటుకున్నారు. స్థానికంగా నీటి సమస్య ఉన్నట్టు తెలుసుకున్న ఆయన శనివారం ట్యాంకర్‌తో మంచినీటిని సరఫరా చేశారు.

ఊరూరా వైద్యం



మందస: భేతాళపురంలో పౌష్టికాహార స్టాల్‌ను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గ్రామాల్లో కొనసాగుతున్నాయి. ప్రజలు శిబిరాలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఈ తరహా సేవలు గ్రామస్థాయిలో లభ్యం కాలేదని చెబుతున్నారు. టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శనివారం వైద్య శిబిరాలు జరగ్గా.. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



సంతబొమ్మాళి: మేఘవరంలో వైద్య సేవల గురించి తెలుసుకుంటున్న జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి తదితరులు



టెక్కలి: తలగాం గ్రామంలో పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, నాయకులు



కంచిలి: చిన్నపాత్రపడ పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి తదితరులు



కవిటి: సీహెచ్‌కపాసుకుద్దిలో పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవులో మందులు అందజేస్తున్న మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉదయ్‌కుమార్, సర్పంచ్ యజ్ఞ



నందిగాం: రథజనబొడ్డపాడులో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కోటబొమ్మాళి: విశ్వనాథపురంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు



సోంపేట: గొల్లూరు వైద్యశిబిరంలో ఎంపీడీవో బెందాళం వెంకటరమణ తదితరులు

దుర్గమ్మకు మంత్రి పూజలు



దుర్గాదేవిని దర్శించుకున్న మంత్రి అప్పలరాజు తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 13వవార్డు పరిధి న్యూకాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దుర్గామాతను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన అనుచరులతో కలిసి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, పలాస ఎంపీపీ ఉంగ సాయిప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, చినంచల ఎంపీటీసీ సభ్యుడు బమ్మిడి దుర్యోధనరావు, 12వవార్డు కౌన్సిలర్ పోతనపల్లి హరిప్రసాద్, గరుడఖండి సర్పంచ్ షణ్ముఖరావు, న్యూకాలనీ యువజన కమిటీ అధ్యక్షుడు చీడి కుమార్ ఉన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష కేంద్రం మంజూరు చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణంలో ఏపీ ఓపెన్ స్కూల్ (ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం) పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, కౌన్సిల్ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఓపెన్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని టెక్కలికి కేటాయించడంతో పరీక్షలకు హాజరయ్యే ఈ ప్రాంతీయులు ఇబ్బందులెదుర్కొంటున్నారని వివరించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు పరీక్ష కేంద్రం మంజూరయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పరపటి కోటిరెడ్డి, తాడి ఆదిరెడ్డి, రాంజీ, సుగ్గ ప్రేమ్‌కుమార్, నీలాపుడిల్లి, బత్తుల రామరావు, కౌన్సిలర్లు ఉన్నారు.

ఏడు దశాబ్దాల కల.. నెరవేరిన వేళ

- దువ్వాడ వాణికి చవితిపేట గ్రామస్తుల అభినందన



దువ్వాడ వాణిని సత్కరిస్తున్న చవితిపేట గ్రామస్తులు

కోటబొమ్మాళి: ఏడు దశాబ్దాల కల నెరవేరింది. దీంతో మండలంలోని చిట్టివలస గ్రామస్తులు ఆనందంతో పొంగిపోయారు. కృతజ్ఞతగా టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణికి సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తితో పాటు చవితిపేట గ్రామస్తులు శనివారం టెక్కలిలో కలిసి దుశ్శాలువలతో సన్మానించి అభినందించారు. వివరాల్లోకి వెళితే.. చిన్నబమ్మిడి జాతీయ రహదారి నుంచి చవితిపేట వరకూ రూ. 2 కోట్ల నాబార్డు నిధులతో అధికారులు ఇటీవల తారురోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. 75 ఏళ్లుగా తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం జరగలేదని, నిమ్మాడ పక్క గ్రామమైనప్పటికీ టీడీపీ నాయకులైన కింజరాపు కుటుంబీకులు ఇప్పటివరకూ పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి రోడ్డు నిర్మాణానికి నిధులు వచ్చేలా కృషిచేయడంతో.. అందుకు ప్రతిగా సన్మానం చేసినట్లు సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు తెలిపారు.

సాయం కోరి.. సెల్ కొట్టేశారు..

- కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



సీసీపుటేజీలో రికార్డయిన నిందితులు

కాశీబుగ్గ: గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ వాహనంపై వచ్చి పడిపోతున్నట్లు నటించి ఓ వ్యక్తి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పరారైన సంఘటన పలాసలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడు కాశీబుగ్గ పోలీసులకు ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కేటీరోడ్డు పక్కన మల్లా రామేశ్వరం అనే వ్యక్తి తన ఇంటి ముందు ఉండగా.. గుర్తు తెలియని యువకుడు పల్సర్ వాహనంపై వచ్చి పడిపోతున్నట్లు నటించాడు. సత్యసాయి భక్తుడైన రామేశ్వరం సేవాగుణంతో సాయం చేయడానికి వెళ్లి బండిని ఎత్తిసాయం అందించాడు. ఇంతలో బండి పడిపోతుందనే ధ్యాసలో ఉండగా జేబులో నుంచి సెల్‌ఫోన్‌ను మరో వ్యక్తి వచ్చి సాయం అందిస్తున్నట్లు నటించి లాగేశాడు. తేరుకునేలోపు అదే బండిపై ఇరువురూ పరారయ్యారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి సీసీపుటేజీలను పరిశీలించారు.

పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళి



ర్యాలీ చేస్తున్న పోలీసులు

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ పరిధిలోని జీఆర్పీ, ఆర్‌పీఎఫ్ పోలీసుస్టేషన్ల ఉన్నతాధికారులు, సిబ్బంది శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. జీఆర్పీ ఎస్సై షేక్ షరీఫ్, హెచ్‌సీ కోదండరావు, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ జె.భాగ్యరెడ్డి ఉన్నారు.

మందసను కరువు మండలంగా ప్రకటించాలి

మందస: మందస మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని మహేంద్ర రైతు సంఘం, చైతన్య రైతు సంఘం నాయకులు బెస్త కామేశ్వరరావు, చింతాడ బాపూజీ, మామిడి మాధవరావు, కొర్ల హేమారావు చౌదరి కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వర్షాభావంతో సెప్టెంబర్ నెలలో ఉబాలు ప్రారంభించడం జరిగిందని, అనంతరం కూడా సరైన వర్షాలు పడలేదన్నారు. ఈ ఏడాది పంటలు పండే అవకాశం లేనందున కరువు మండలంగా ప్రకటించాలన్నారు.

కొత్తపల్లి విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న నాయకులు

మందస: కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రతిభ పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు, పలాస మండలం రంగోయిలలో జరిగిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. విజయాలను అందిస్తున్న టి.జీవన్‌సింగ్, ఎస్.గణేష్, వై.హారిక, ఎన్.భార్గవిలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు, సర్పంచ్ సేనాపతి దివ్య, హెచ్ఎం ఎస్.గణేశ్వరరావు, పీఎంసీ చైర్మన్ టి.జ్యోతి, ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, చిత్రసేను అబ్రహం శనివారం అభినందించారు.

నేటినుంచి కిడిసింగిలో గ్రామ దేవత ఉత్సవాలు

వజ్రపుకొత్తూరు రూరల్: కిడిసింగి గ్రామంలో వెలసిన ఉమామహేశ్వరి గ్రామదేవత ఉత్సవాలు ఆదివారం నుంచి మూడు రోజులు నిర్వహిస్తున్నట్టు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. దసరా మహోత్సవాలు సందర్భంగా ప్రతి ఐదేళ్లకు గ్రామ దేవత ఉత్సవాలు జరుపుకోవడం సంప్రదాయమన్నారు. అయితే కరోనా కారణంగా ఉత్సవాన్ని ఈసారి ఏడేళ్ల తర్వాత జరుపుకుంటున్నామన్నారు.

భవానీస్వాముల కలశ యాత్ర



బహుదానది వద్ద కలశాలతో భవానీ భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా తిప్పనపుట్టుగ గ్రామానికి చెందిన భవానీ మాలధారణ చేసిన స్వాములు శనివారం ఈదుపురం నుంచి తిప్పనపుట్టుగ వరకు కలశ యాత్రను చేపట్టారు. స్థానిక బహుదానది గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మట్టి కలశాలతో గంగా జలాన్ని మేళతాళాలు మధ్య ఊరేగింపుగా తిప్పనపుట్టుగ సన్నిధానం వరకు తెచ్చారు. అనంతరం గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి పవిత్ర జలంతో జలాభిషేకం చేశారు.

'సామాజిక సాధికార యాత్ర'ను విజయవంతం చేద్దాం



సామాజిక సాధికార యాత్రకు సూచనలిస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు

ఇచ్ఛాపురం: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఖ్యాతి గడించారని వైఎస్సార్ సీపీ ఇచ్ఛాపురం సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం సామాజిక సాధికార బస్సుయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న పట్టణం నుంచి ప్రారంభం కానున్న సామాజిక సాధికార బస్సుయాత్రను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. బహిరంగసభ ఏర్పాటుకు బస్టాండ్ కూడలిలో అనువైన స్థలాన్ని పరిశీలించారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్‌చైర్మన్ ఉలాల భారతిదివ్య, పట్టణ అధ్యక్షుడు బి.ప్రకాశరావుపట్నాయక్, మున్సిపల్, మండల జేసీఎస్‌ల అధ్యక్షుడు సాలిన ఢిల్లీ, ఆశి పురుషోత్తం పాల్గొన్నారు.

కంచిలి: ఈ నెల 26వ తేదీన ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించబోయే 'సామాజిక సాధికార యాత్ర'ను విజయవంతం చేద్దామని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరి షత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ మేరకు శనివారం సాయంత్రం బస్సు యాత్ర సన్నాహక సమావేశాన్ని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మిగతా పార్టీ నేతలతో నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు ఉన్నారు.

సామాజిక సాధికార యాత్రపై సమావేశం

కవిటి: ఇచ్ఛాపురంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించే సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్ కోరారు. నెలవంక గ్రామపంచాయతీలో కార్యకర్తలు, ముఖ్యనాయకులతో యాత్రపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతుభరోసా కేంద్రం అధ్యక్షుడు దువ్వు కృష్ణారెడ్డి, కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, పార్టీ నాయకులు దుర్గాశి కుమార్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, పులకల శ్రీరాములు ఉన్నారు.

వైఎస్సార్ చేయూతతో ఆర్థిక స్వావలంబన



మాట్లాడుతున్న డీపీఎం రామ్మోహన్‌రావు

వజ్రపుకొత్తూరు: వైఎస్సార్ చేయూత పథకంలో స్వయంశక్తి సంఘాల మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని వెలుగు డీపీఎం చింతాడ రామ్మోహనరావు అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో స్వయంశక్తి సంఘాల అధ్యక్షుడు, సీఎఫ్‌లు, సీసీలతో శనివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మరెక్కడా లేనివిధంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకుంటోందన్నారు. మహిళలు తీసుకున్న స్త్రీనిధి, ఇతర రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా 'ఏ'గ్రేడ్ సంఘాలుగా ఎదగాలని కోరారు. శ్రీకాకుళం, నరసన్నపేటల్లో ఏర్పాటు చేసిన మహిళా మార్టులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం వి.సత్యన్నారాయణ, మేనేజర్ కె.రాము, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, సీసీ ఇప్పిలి ధనలక్ష్మి, మంగమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం చేరువ

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- పట్టుపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



బ్రోచర్లను అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: అర్హులందరికీ సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. నీలంపేట సచివాలయం పరిధి పట్టుపురం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. గత ప్రభుత్వానికి..ప్రస్తు ప్రభుత్వానికి తేడా గమనించాలని గ్రామస్తులను కోరారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వాణి కుమార్తె దువ్వాడ హైందవి, తండ్రి ఎస్.రాఘవరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాదాన మురళి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, సర్పంచ్ మెట్ట ఈశ్వరమ్మ, నాయకులు రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దనరావు, గూట్ల లక్ష్మణరావు, గురువెల్లి కేశవరావు, సనపల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు చెంచులు, పూజారి సత్యం, సింగూరు వాసు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సోషల్ మీడియా కన్వీనరు సింగూరు నారాయణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, ఎ.సురేష్ ఉన్నారు.

'విప్లవోద్యమంలో అరాచకవాదులకు స్థానం లేదు'



ప్రసంగిస్తున్న సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు వై కొండయ్య

పలాస: విప్లవోద్యమంలో అరాచక వాదులకు స్థానం లేదని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు, శ్రీకాకుళం జిల్లా సీనియర్ నాయకులు వై.కొండయ్య చెప్పారు. పార్టీ క్రమశిక్షణకు ప్రతి ఒక్కరూ లోబడి ఉండాలన్నారు. పలాస మండలం బొడ్డపాడు అమర వీరుల స్మారక మందిరంలో శనివారం న్యూడెమొక్రసీ పార్టీలోకి ఉద్దానం ప్రాంతానికి చెందిన పలువురు సీనియర్ సభ్యులు నాయకులు గొరకల బాలకృష్ణ, కుత్తుం హేమ, పోతనపల్లి కుసుమ, జడ్డే అప్పారావు, సార జగన్, రాపాక మాధవరావు తదితరులు తమ మాతృసంస్థలోకి చేరుతున్న సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు. జిల్లా నాయకుడు గొరకల బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ తదితరులు మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అమరవీరులు పైలా వాసుదేవరావు, పోతనపల్లి కుమారన్న, పైల చంద్రమ్మ, పోతనపల్లి జయమ్మ తదితరుల ఆశయాలను ముందుకు తీసుకు పోవాలని వారి బాటలో నడవాలని చెప్పారు. పార్టీ పేరు చెప్పుకొని తప్పుడు బాటలో వెళ్లిన వ్యక్తులకు ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెబుతారన్నారు.

రెడ్డిక సామాజిక భవన నిర్మాణానికి రూ. లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న పిలక సంతోష్ తదితరులు

ఇచ్ఛాపురం: శ్రీకాకుళం అంపోలు రోడ్‌లో ఈనెల 23వ తేదీన శంకుస్థాపన చేయనున్న రెడ్డిక కుల సామాజిక భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, సంతోష్, కుటుంబ సభ్యుడు కళ్యాణ్‌లు రూ. లక్ష విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రెడ్డిక కుల సంఘ జిల్లా అధ్యక్షుడు బల్లాడ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి ప్రొఫెసర్ విష్ణుమూర్తిలకు అందజేశారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పాల వసంత్‌రెడ్డి, త్రినాథ్‌రెడ్డి, మోహన్‌రావు, దుక్క రాజశేఖర్, పిలక యాదవరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, దువ్వు వివేకానంద, సీలాపు ఢిల్లీరావు, నాగభూషణ్, చిట్టిబాబు, న్యాయవాదులు గిన్ని సీతయ్య, నందిక రవణయ్యరెడ్డి, రేవాడ దేవరాజు, డి.విష్ణుమూర్తి పాల్గొన్నారు.

24న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 31వ వార్డులో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఈ నెల 24వ తేదీన రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆవిష్కరిస్తారని కౌన్సిలర్ జోగి సతీష్ తెలిపారు. చివరిదశలో ఉన్న పనులను ఆయన శనివారం పరిశీలించారు.

పూజలందుకుంటున్న జగన్మాత



టెక్కలి: లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి



సోంపేట: ఇస్కలపాలెంలో కుంకుమ పూజల్లో మహిళలు

శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారు బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.